వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మంగళగిరి : జర్నలిస్ట్ నాయుడు నాగరాజు ఆధ్వర్యంలో ఎర్రబాలెం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సునీత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సునీత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌లో కేవలం రూ.5లకే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను అందజేయటం అభినందనీయమని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, దానబోయిన నాగయ్య, రేమిడిశెట్టి గోపి, ఎస్కే గౌస్, శ్రీనివాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. మంగళగిరి రూరల్ ప్రాంతంలోని పెదవడ్లపూడి గ్రామంలో శనివారం విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిక్కవోలు చలమాజీకి బీఫారం ఇవ్వడం జరిగింది. జలీల్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన, మీడియా రంగంలో ఉన్న బిక్కవోలు చలమాజీకి, ఉత్తరాంధ్ర పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమిస్తున్నామని, అలాగే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బి-ఫారం ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ సైదా, రిజ్వాన, ఎం.రామయ్య, షేక్ మస్తాన్, భాషా, జానీ బేగం, తదితరులు పాల్గొన్నారు.

యూ-1 రిజర్వ్ జోన్ ఎత్తివేస్తూ జీఓ జారీ చేయడంపై రైతులు హర్షం

విశాలాంధ్ర-తాడేపల్లి : యూ-1 రిజర్వ్ జోన్ ఎత్తివేసి, కన్వర్షన్ చార్జీలను ఎత్తివేస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయటాన్ని స్వాగతిస్తూ రైతులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని రైల్వే గేట్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి, సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి, కొలనుకొండ, ఉండవల్లి, కుంచనపల్లికి చెందిన యూ-1 జోన్ భాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ యూ-1 జోన్‌పై తెలుగు దేశం పార్టీ ఇంకా రాజకీయం చేస్తుందని, రైతులను తప్పుదోవ పట్టించి రైతులను తనవైపు లాక్కొనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. జయభేరి సంస్థ ద్వారా మురళి మోహన్‌కు లబ్ధి చేకూర్చే విధంగా చంద్రబాబునాయుడు యూ-1 రిజర్వ్ జోన్ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మేకా అంజిరెడ్డి, కళ్ళం రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై సరైన అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు కార్పొరేట్ లా ప్రాక్టీస్ చేయా లంటే కాంట్రాక్టుల చట్టంపై సరైన అవగాహన ఉండాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'కార్పొరేట్ లీగల్ ప్రాక్టీస్ అండ్ జనరల్ లిటిగేషన్' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అడ్వకేట్ అసద్ హుస్సేన్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత విద్యార్థులు ఎదుర్కోవాల్సిన సవాళ్ల గురించి తెలియజేశారు. కంపెనీ ఇన్‌కార్పొ రేషన్, అణచివేత, దుర్వినియోగం, షేర్‌హోల్డింగ్ మొదలైన వివిధ వివాదాల గురించి కూడా తెలియజేశారు. ఒక కార్పొరేట్ న్యాయవాది కోర్టు అధికార పరిధిని తెలుసుకోవడం, వర్తించే నిబంధనలు, కోర్టు మర్యాదలు వంటి విధానపరమైన అంశాలను కూడా విద్యార్థులకు వివరించారు. కార్యక్ర మంలో విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా సిబ్బంది, పాల్గొన్నారు.

నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా రోశయ్య

విశాలాంధ్ర-పెదకాకాని : పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి నిర్ణయించుకున్నట్లు పెదకాకాని గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరికుంట రోశయ్య అన్నారు. శనివారం పెదకాకానిలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీల రాజ్యాధికారం కోసం పోరాడుతానని, అరాచక పాలనను తరిమికొడదా మని, దోపిడీ నేతలపై తిరుగుబాటు ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఓటర్లు తమ అమూల్య మైన ఓటు హక్కును తనకు వేసి తనను ఆశీర్వదించాల కోరారు.

ఎన్నికల అక్రమాలుపై స్పందించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల అక్రమాలుపై వెంటనే స్పందించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250264కు వాట్సాప్ నెంబర్ 8790005577కి ఫిర్యాదు చేయా లని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల కోసం ప్రచారం చేసే ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లపై కఠిన చర్యలు తీసుకునేటట్లు ఎన్నికల అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, దీనికి భిన్నంగా ఏదైనా రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే ఐపీసీ సెక్షన్ 171, 123తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 134, 134(ఎ) సెక్షన్ కింద చట్టపరమైన క్రమ శిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కేంద్ర ఎన్ని కల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ; వార్డు సచివాలయ సిబ్బందికి ఎన్ని కల విధులను పరిమితంగా అప్పజెప్పాలని, వలంటీర్లను పూర్తిగా ఎన్నికలకు దూరంగా ఉంచాలన్నారు. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రభుత్వ భవనాలు, ఆస్తులపై ఉన్న కటౌట్స్, బ్యానర్స్, జెండాలను తొలగించాలని, చర్చీలు, దేవాలయాలు, మసీదులలో ఎన్నికల ప్రచా రం జరపరాదని వెల్లడించారు. డబ్బులు, మద్యం లాంటి ప్రలోభాలతో ఓటర్లను ప్రభావితం చేయ రాదని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 328/2023 - I.A. No. 327/2023
in O.S. No. 505/2023

వేమూరి శ్రీనివాసులు ... వాది/ పిటీషనర్
మరియు
గుర్రం పద్మావతి మరియు ఇతరులు
... ప్రతివాది/ రెస్పాండెంటు

టు: గ్రంధి సుధారాణి, భర్త జి.రాజేష్,
C/o గ్రంధి మోహన్‌రావు గుంటూరు వారి వీధి, గుంటూరు

ఈ దావాలో పరిహార నిమిత్తము మీ మీద దావా దాఖలు చేసియుండుట వలన స్వతహాగా గానీ, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరము చెప్పకూడిన ప్లీడరు ద్వారా కానీ, సదరు దావాకు ప్రత్యుత్తరములు చెప్పగలందులకు 2024 సంవత్సరం మార్చి నెల **26వ తారీఖు పగలరు 10:30** నిముషములకు పై కోర్టులో హాజరు అగుటకు నీకు/మీకు దావా సమను ద్వారా తెలియజేయుచున్నాను.

(పై కోర్టువారి ఉత్తర్వులతో

బద్దిపూడి శ్రీనివాసరావు, బి.ఎ., బి.ఎల్.
అడ్వకేట్, 35-4-69, సీతారామపురం,
ఒంగోలు, సెల్ : 9440660929

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ, యస్.జి.ఓ. కాలనీ, సంతోష్‌నగర్ 2వలైను, వేణుగోపాల స్వామీ గుడి రోడ్ ఎదురు, వినీలా టవర్స్, ఫ్లాటు నెం.201 కాపురస్తుడు కనుపర్తి వెంకట శివ రామారావు, తండ్రి.లేటు అప్పారావు గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తండ్రి గారి పేరిటిన ఉన్న, గుంటూరు డి.& సబ్.డి, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం:16-ఐలో య.2-18శెంట్లలో య.0-28శెంట్లలో చ.గ. 600లు(చ.గ.400లు & చ.గ.200లు) కలిగిన రెండు ఒరిజినల్ దస్తావేజు నెంబర్లు 5625/1987 & 9358/1994 యస్.ఆర్.ఓ.గుంటూరులో రిజిష్టరు కాబడిన దస్తావేజులు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకోని డి:13-03-2024న ఏ.టి. అగ్రహారంలో జిరాక్సు తీసుకొనుటకు వెళ్ళు క్రమంలో పోయినవి. ఆ చుట్టుప్రక్కల ఎంత విచారించినను దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైన దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు గాక సదరు దస్తావేజును దుర్వినియోగపరచిన యెడల నాక్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు భాధ్యులుకాగలరు.

కె. కృష్ణకిషోర్,అడ్వకేటు,
జిల్లా కోర్టు ఎదురు, గుంటూరు,సెల్:7799661199

వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా ఖరారు

- గుంటూరు ఎంపీగా కిలారి, నరసరావుపేట ఎంపీగా అనిల్
- గుంటూరు శాసనసభకు కొత్త ముఖాలు
- పలు స్థానాల్లో మార్పులు
- పల్నాడులో చిలకలూరిపేట మినహా పాత వారికే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు : శాసనసభ, పార్లమెంట్ అభ్యర్థుల తుది జాబితాను రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి శనివారం ప్రకటించారు. ఈ జాబితాలో గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఇద్దరు ఎంపీ అభ్యర్థులతో పాటు 14 శాసనసభ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. ఇక గుంటూరు ఏడు శాసనసభ స్థానాలలో పలువురు కొత్త వారికి అవకాశం కల్పించారు. పలు స్థానాలకు మార్పులు చేశారు. పల్నాడు జిల్లాలోని ఏడు స్థానాలకు ఒక్క చిలకలూరిపేట మినహా మిగిలిన ఆరు స్థానాలకు పాత వారికే అవకాశం కల్పించారు. గత ఎన్నికల్లో పొన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన కిలారి వెంకట రోశయ్యను ఈసారి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. అదేవిధంగా నెల్లూరు టౌన్ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌ను నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఇక శాసనసభ స్థానాలకు సంబంధించి గుంటూరు జిల్లాలో గత ఎన్నికలలో ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా గెలుపొందిన మేకతోటి సుచరితను తాడికొండ అభ్యర్థిగా ప్రకటించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన విడదల రజినిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా కుమార్తె నూరి ఫాతిమాకు ప్రస్తుతం తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. అలాగే ప్రత్తిపాడు, పొన్నూరు, మంగళగిరి స్థానాలకు కొత్త ముఖాలను అభ్యర్థులుగా నిలబెట్టారు. పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట అభ్యర్థిగా గుంటూరు నగర మేయర్‌గా ఉన్న కావటి శివ నాగ మనోహర్ నాయుడును ప్రకటించారు. మిగిలిన స్థానాలలో ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా కొనసాగు తున్న వారికే అవకాశం కల్పించారు. పల్నాడులో పలు స్థానాలలో మార్పులు జరుగుతాయని ప్రచారం జరిగిన ప్పటికి తుది జాబితాలో పాత వారికే అవకాశం కల్పించడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్లయింది.

అభ్యర్థులు వీరే:

గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా కిలారి వెంకట రోశయ్య, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా పి.అనిల్‌కుమార్ యాదవ్‌లను ప్రకటించారు.

గుంటూరు జిల్లా నియోజకవర్గ అభ్యర్థులుగా మేకతోటి సుచరిత (తాడికొండ), బలసాని కిరణ్‌కుమార్ (ప్రత్తిపాడు), అన్నా బత్తుని శివకుమార్(తెనాలి), అంబటి మురళి (పొన్నూరు), విడదల రజిని(గుంటూరు పశ్చిమ), షేక్ నూరి ఫాతిమా(గుంటూరు తూర్పు), మురుగుడు లావణ్య(మంగళగిరి) ఉన్నారు. అదేవిధంగా పల్నాడు జిల్లాకు సంబంధించి నంబూరు శంకరరావు (పెదకూర పాడు), బొల్లా బ్రహ్మనాయుడు(వినుకొండ), అంబటి రాంబాబు (సత్తెనపల్లి), కాసు మహేష్ రెడ్డి (గురజాల), కావటి శివనాగమనోహర్ నాయుడు (చిలకలూరిపేట), డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (నరసరావుపేట), పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(మాచర్ల) ఉన్నారు.

'ప్రజా గళం' సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించిన మరుక్షణం నుంచి రాష్ట్రానికి పట్టిన శని వదిలి పోతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చె న్నాయుడు, 'అయోధ్య నిర్మితమైనంత వేగంగా అమరావతి కూడా నిర్మాణం జరగాలని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీల ఉమ్మడి సమావేశం గుంటూరులోని స్థానిక మౌర్య ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగింది. అచ్చె న్నాయుడు మాట్లాడుతూ ఏపీని పున: నిర్మించుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా పొత్తులో భాగంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్ప టికీ, ఎలాంటి అరమరికలు లేకుండా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన సూచించారు. డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ అమరావతి వంటి ప్రతిష్టాత్మకమైన నగర నిర్మాణానికి బీజేపీ సహకారం కూడా కావాలని కోరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ ఆవిడే మాట్లాడుతూ త్వరలో ఏపీకి వైసీపీ విముక్తి కలుగుతుందని, నేడు జరగబోయే 'ప్రజాగళం' సభను విజయవంతం చేయాలని ప్రజలను ఆయన కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ కూటమి విజయానికి 'తొలి అడుగు' గా నేడు నరేంద్ర మోడీ హాజరు కాబోయే 'ప్రజాగళం' సభ నాంది పలుకుతుందన్నారు. కార్యక్రమంలో తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు తూర్పు, పశ్చిమ టీడీపీ అభ్యర్థులు పిడుగురాళ్ల మాధవి, మహమ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్ర, టీడీపీ, బీజేపీ, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మయ్య హంతకులను అరెస్ట్ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సుదీర్ఘ కాలం విప్లవం కోసం అంకితమై పని చేసిన కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మ య్యను విప్లవం ముసుగులో హత్య చేసిన చంద్రం ముఠాను తక్షణం అరెస్టు చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో నాదెండ్ల బ్రహ్మయ్య సంస్మరణ సభ దళిత, బహుజన, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం జరిగింది. సభకు న్యాయవాది శిఖా సురేష్ అధ్యక్షత వహించారు. గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బ్రహ్మయ్యను తామే హత్య చేశామని హంత కులు ప్రకటన విడుదల చేసిన ఇంతవరకు జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిం చడం దారుణమన్నారు. 40 సంవత్సరాలు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ప్రజా నాయ కుడి హత్య జరిగినా పోలీసుల్లో చలనం లేకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేదప్రజలకోసం పోరాడిన బ్రహ్మయ్య చిరంజీవిగా ఉంటారని కొని యాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీలు పోరాడుతుంటే నాదెండ్ల బ్రహ్మయ్యను అతను పని చేస్తున్న పార్టీ చర్చల పేరుతో పిలిచి గొంతుకు తాడుబిగించి దారుణంగా హత్య చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మాజీమంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్, వీసీకే పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కైలా జయసుధ, విరసం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, చిలుకా చంద్రశేఖర్, వై.వెంకటేశ్వరరావు, సాధు మాల్యాద్రి, పాల్గొన్నారు.

బాల్యాన్ని విషతుల్యం చేస్తున్న సామాజిక మాధ్యమాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నేడు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడుతున విద్యార్థుల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని, దీని వల్ల వారి జీవితం విషతుల్యమవుతున్నదని ఎమ్మెల్సీ టి.కల్పలత రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆంధ్రా లూథరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సం యుక్త ఆధ్వర్యంలో స్థానిక ఏ.ఎల్ బిఈడి కళాశాలలో శనివారం సామాజిక మాధ్యమాల వ్యసన నియంత్రణకు ఉపాధ్యాయులు తీసుకోవలసిన దిశా నిర్దేశ మార్గదర్శకాలు అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్పలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌పై అధిక ఆసక్తి కనపరుస్తూ వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తప్పనిసరిగా సెల్ ఫోన్ పిల్లలకు దూరంగా ఉంచాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.ఎస్తేరు సునీల, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ అంజన్ కుమార్, డాక్టర్ డి శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పాల్ రత్నాకర్, స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈద శామ్యూల్ రెడ్డి, డైరెక్టర్ అంజిరెడ్డి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు మాట్లాడారు.ఏపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావు, డాక్టర్ డి.నాగచంద్రిక, మేనేజర్ ఎస్ అబ్రహం వెస్లీ, అధ్యాపకులు ఎం వినయ్, పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండా లన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అధునాతన వైద్యాన్ని మన గడప ముందుకే తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని ఆయన కొనియాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను డీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుతో కలిసి అప్పిరెడ్డి లబ్ధిదారులకు శనివారం అందజేశారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తు న్నట్లు తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా బలోపేతమై అసమా నతలు తొలగి అంతరాలు లేని అందమైన సమాజం ఆవిష్కృతమవుతుందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకట కృష్ణ, షేక్ రోషన్, మోతుకూరి వెంకటరత్నం, మార్కెట్ బాబు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే మూడు పార్టీల కలయిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను అంతమొందించేందుకే టీడీపీ, జనసేన, బీజేపీలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయని గుంటూరు పశ్చిమ నియో జకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నానీ) పేర్కొన్నారు. శనివారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యలయంలో పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం, గుంటూరు పశ్చిమ నియోజవర్గ టీడీపీ అభ్యర్థి పిడుగురాళ్ల (గల్లా) మాధవితో నియోజకర్గ టీడీపీ నేతల పరిచయ కార్యక్రమం, చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరగబోయే 'ప్రజా గళం' సభకు నియోజక వర్గం నుండి జనసమీకరణ చేసి విజయవంతం చేయుట కొరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పరంగా 20 ఏళ్ళు వెనక్కి పోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు తమ పార్టీ అటు బిజెపితోను ఇటు జనసేనతో ఎన్నికల పొత్తు పెట్టుకుందని వివరించారు.

పాఠశాల స్థాయిలోనే తెలుగు నేర్చుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అరవింద హైస్కూల్ కుంచనపల్లి లోని విద్యార్థిని విద్యార్థులతో 'వేమన' సాహిత్యం గురించి వివరించారు. ప్రముఖ విద్యావేత్త శివరాంని పరామర్శించడానికి వచ్చిన రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి పిల్లలతో తెలుగు టీచర్లతో తెలుగు భాష గొప్పదనం గురించి వేమన పద్యాల వెనుకున్న కఠిన సత్యసూత్రాల గురించి ఎంతో గొప్పగా చెప్పారు. విద్యావేత్త, సాహిత్యవేత్త శివరాం శిష్యరికంలో సాహిత్యాన్ని ఎంతో గాఢంగా తీసుకున్నట్లు, అనంతపురంలో ఓ గ్రామంలో జన్మించి, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి రచయితగా, కథకుడిగా, విమర్శకుడిగా, ఎంతో విలువలతో కూడిన సాహిత్యాన్ని తెలుగు వారికి అందించిన ఘనత రాచపాలెందని, వారు రచించిన 'పొలి' అనే వచన కవిత్వాన్ని హృత రూపకంగా అరవింద విద్యార్థులు ప్రదర్శనను గుర్తుచేసుకుని ప్రిన్సిపల్ ఇంద్రాణి రాచపాలెం దంపతులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు మొదటి ఎడిషన్

విశాలాంధ్ర-గుంటూరు: గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ తమ 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు యొక్క మొదటి ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ రంగంలో మహిళలను వేడుక చేయడానికి ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమం, వ్యవసాయ రంగంలో విభిన్న అంశాలను ఒకచోట చేర్చడం, భారత దేశ వ్యవసాయ రంగంలో మహిళల కీలక పాత్రను గుర్తించడానికి, గుర్తించ డానికి ఆలోచనాత్మక సంభాషణలలో పాల్గొనడం ఈ శిఖరాగ్ర సమావేశం లక్ష్యం. వ్యవసాయం పురుషాధిక్య రంగం అని విస్తృతంగా అపోహ ఉన్నప్పటికీ, మన దేశ డేటా భిన్నమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. భారతదేశంలో, 86.1 మిలియన్ల మంది మహిళలు, దేశంలోని మొత్తం మహిళా కార్మికులలో 60 శాతం మంది వ్యవసాయంలో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మహిళల శాతం గ్రామీణ భారతదేశంలో 84 శాతం వరకు ఉంది. మరోవైపు, అగ్రి-బిజినెస్‌లలో కూడా, పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అందువల్ల భారత వ్యవసాయంలో మహిళల కీలకమైన, ఇంకా తరచుగా విస్మరించబడుతున్న పాత్రపై వెలుగునిచ్చేందుకు ఈ శిఖరాగ్ర సమావేశం ఉద్దేశించబడింది.

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆశయ సాధనకు తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా పెట్టిన పొట్టి శ్రీరాములు అమరజీవిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని శాంతియుతంగా నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేశా రని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి మూల పురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో: ఒక దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి ఎంత దూరం అయినా వెళ్లగలరు అనడానికి పొట్టిశ్రీరాములు ఒక నిదర్శనం అని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా హిందూ కళాశాల కూడలి వద్ద గల విగ్రహానికి శనివారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు వెస్ట్ టీడీపీ ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. హిందూ కళాశాల కూడలిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు లింగం శెట్టి ఈశ్వరరావు, నాయ కులు బోడపాటి నాగేశ్వరరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర రావు, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శాంత కుమార్, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, బ్రహ్మానందం, స్వర్ణలత, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి శనివారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శమని కొనియాడారు. పొట్టి శ్రీరాములు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో: భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం నిరాహార దీక్ష చేసి అమరుడైన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజలు మరువలేనిదని వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమం పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అంబటిని శాలువాలతో సత్కరించారు.

దుగ్గిరాలలో: మండల కేంద్రమైన దుగ్గిరాల రైలుపేట వంతెన వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం, దుగ్గిరాల దోస్తు వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వంతెన వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, దోస్త్ సభ్యులు గద్దె వాసు, అన్నవరపు సత్యనారాయణ, భాస్కరుని వెంకటేశ్వరరావు, చుండూరు లక్ష్మణరావు, చేకూరి శివ, కాకా బాబు, పసుపులేటి వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో నిష్పక్షపాతంగా సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు జరిగేలా అధికారులు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రిటర్నింగ్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు, జిల్లా, రెవెన్యూ, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాల్గవ విడతలో లోక్‌సభకు, శాసనసభకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ శనివారం షెడ్యూల్ ప్రకటించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయటం జరుగుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ల స్వీకరణకు తుదిగడువని, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణ గడువని, మే 13వ తేదిన ఎన్నికలు జరుగు తాయని, జూన్ 4వ తేది ఓట్లు లెక్కింపు జరుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఓట్లు లెక్కింపు జరిగే జూన్ 4వ తేదిన ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్త నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవళి అమలు చేసేందుకు నియమించిన బృందాలు వెంటనే ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఆదివారం జిల్లాలో జరిగే గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షలు ఏపీపీఎస్సీ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సజావుగా జరిగేలా లైజనింగ్, చీఫ్ సూపరింటెంట్ లు సంబంధిత జిల్లా అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎన్నికలు, ఎన్ఫోర్స్మెంట్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

40 పడకల ప్రసూతి విభాగం ప్రారంభం : మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నూతనంగా రూ.70 లక్షల వ్యయంతో ఆధునీకరించిన 40 పడకల ప్రసూతి విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని శనివారం ప్రారంభించారు. మంత్రి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో కలిసి ప్రసూతి విభాగాన్ని ఆమె పరిశీలించారు. కార్పొరేట్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ప్రత్యేక శ్రద్ధతో ఈ వార్డును ఆధునీకరించామని డాక్టర్ కిరణ్ కుమార్ మంత్రి రజని దృష్టికి తీసుకెళ్ళారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం మంత్రి విడదల రజని, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏంటి కృష్ణబాబు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, డిఎంఈ డాక్టర్ నరసింహం, జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ ముస్తఫా, ప్రజా ప్రతి నిధులు కృషి చేస్తున్నార న్నారు. కార్యక్రమంలో సీఐఐ అధ్యక్షుడు లక్ష్మీ ప్రసాద్, పూర్వ అధ్యక్షుడు రామకృష్ణ, గైనికాలజి విభాగం హెచ్ఓడి డాక్టర్ అరుణ, ప్రొఫెసర్ డాక్టర్ జయంతి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

మార్పుకి వేదికగా ప్రజాగళం బహిరంగ సభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 17న బొప్పూడి సమీపంలో జరగనున్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ ప్రజా గళం బహిరంగ సభ ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలవనుందని, ప్రజలంతా ఎదురుచూస్తున్న మార్పుకి వేదిక కాబోతుందని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి దెబ్బకు వైసీపీ నాయకులు పోటీ చేయాలా? వద్దా? అనే దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆయన అభిప్రాయపడ్డారు. నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పాలన కోసం ఐదుకోట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

గొప్ప త్యాగపురుషుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వరాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగ పురుషుడు, సత్యాన్వేషి అని ప్రముఖ విశ్లేషకులు ఆర్‌వీ సింగరయ్య అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఆ సంస్థ కార్యదర్శి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సింగరయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష సాగించి చివరకు ప్రాణ త్యాగం చేసి అమరుడయ్యారని కొనియాడారు. దీక్ష చేస్తూనే 1952, డిశంబర్ 15న 58 రోజుల తరువాత పొట్టి శ్రీరామలు అమరుడ య్యారని పేర్కొన్నారు. విశ్రాంత అధికారి సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణ కోసం పాటుపడ్డారని, అనేక సత్యాగ్రహాల్లో పాలల్గొని జైలు శిక్ష అనుభవించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సదాశివం, మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

ల్యాబ్ పరీక్షలు క్రమంగా పెంచాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ల్యాబ్ పరీక్షలు క్రమంగా పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డిఎంహెచ్ఓ)అధికారి కె. విజయలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్లకు ఆదేశించారు. గుంటూరులోని డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు డిఎంహెచ్ విజయలక్ష్మి అధ్యక్షతన మలేరియా అసిస్టెంట్ అధికారులు.. మలేరియా సబ్ యూనిట్ అధికారులకు, ల్యాబ్ టెక్నీషియ న్లకు నెలవారి సమావేశం శనివారం జరిగింది. డీఎంహెచ్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అవసరమైన అన్ని రకాల పరీక్షలు చేసి సకాలంలో నివేదికలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మలే రియా అధికారి సుబ్బరాయ నన్, ప్రభాకర్‌రెడ్డి, నరేంద్ర, సబ్ యూనిట్ అధికా రులు దస్తగిరి, గణేష్, ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు తక్షణం తొలగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల కోడ్ శనివారం నుండే అమలులో ఉంటుందని, నగరంలో రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తక్షణం తొలగించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, ఎంసీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ 24 గంటల్లో నగరంలోని ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు తొలగించాలన్నారు.

CHANGE OF NAME

I, **ACHUTHA VENKATA SUNIL KUMAR** (Old Name), S/o. VENKATESWARA RAO, Resident of Door No.21-7-8, Vanga Vari Street, Chowthra Center, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as **ATCHUTA VENKATA SUNIL KUMAR** (New Name) S/o. VENKATESWARA RAO, Hereafter my name is known as **ATCHUTA VENKATA SUNIL KUMAR** (New Name) S/o. VENKATESWARA RAO.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, గోరంట్ల, మునుస్వామి నగర్ 2వ లైను, డోరు నెం.11-846రు కాపురస్తులు **బండ్లమూడి సాంబశివరావు** గారి కుమార్తె **బండ్లమూడి రేవతి (సెల్: 9490006525)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం.J7847341** ఒరిజినల్‌ను **డి.07-03-2024**న పెదకాకానిలో పోగొట్టుకున్నాను. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మంగళగిరి : జర్నలిస్ట్ నాయుడు నాగరాజు ఆధ్వర్యంలో ఎర్రబాలెం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సునీత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సునీత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌లో కేవలం రూ.5లకే 20 లీటర్ల మినరల్ వాటర్‌ను అందజేయటం అభినందనీయమని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, దానబోయిన నాగయ్య, రేమిణిశెట్టి గోపి, ఎస్‌కే గౌస్, శ్రీనివాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు. మంగళగిరి రూరల్ ప్రాంతంలోని పెదవడ్లపూడి గ్రామంలో శనివారం విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిక్కవోలు చలమాజీకి బీఫారం ఇవ్వడం జరిగింది. జలీల్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన, మీడియా రంగంలో ఉన్న బిక్కవోలు చలమాజీకి, ఉత్తరాంధ్ర పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమిస్తున్నామని, అలాగే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బి-ఫారం ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ సైదా, రిజ్వాన, ఎం.రామయ్య, షేక్ మస్తాన్, భాషా, జానీ బేగం, తదితరులు పాల్గొన్నారు.

యూ-1 రిజర్వ్ జోన్ ఎత్తివేస్తూ జీఓ జారీ చేయడంపై రైతులు హర్షం



విశాలాంధ్ర-తాడేపల్లి : యూ-1 రిజర్వ్ జోన్ ఎత్తివేసి, కన్వర్షన్ చార్జీలను ఎత్తివేస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయటాన్ని స్వాగతిస్తూ రైతులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని రైల్వే గేట్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి, సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి, కొలనుకొండ, ఉండవల్లి, కుంచనపల్లికి చెందిన యూ-1 జోన్ బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ యూ-1 జోన్‌పై తెలుగు దేశం పార్టీ ఇంకా రాజకీయం చేస్తుందని, రైతులను తప్పుదోవ పట్టించి రైతులను తనవైపు లాక్కొనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. జయభేరి సంస్థ ద్వారా మురళి మోహన్‌కు లబ్ధి చేకూర్చే విధంగా చంద్రబాబునాయుడు యూ-1 రిజర్వ్ జోన్ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మేకా అంజిరెడ్డి, కళ్ళం రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై సరైన అవగాహన ఉండాలి



విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు కార్పొరేట్ లా ప్రాక్టీస్ చేయాలంటే కాంట్రాక్టుల చట్టంపై సరైన అవగాహన ఉండాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసద్ హుస్సేన్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'కార్పొరేట్ లీగల్ ప్రాక్టీస్ అండ్ జనరల్ లిటిగేషన్' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అడ్వకేట్ అసద్ హుస్సేన్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత విద్యార్థులు ఎదుర్కోవాల్సిన సవాళ్ల గురించి తెలియజేశారు. కంపెనీ ఇన్‌కార్పొరేషన్, అణచివేత, దుర్వినియోగం, షేర్‌హోల్డింగ్ మొదలైన వివిధ వివాదాల గురించి కూడా తెలియజేశారు. ఒక కార్పొరేట్ న్యాయవాది కోర్టు అధికార పరిధిని తెలుసుకోవడం, వర్తించే నిబంధనలు, కోర్టు మర్యాదలు వంటి విధానపరమైన అంశాలను కూడా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా సిబ్బంది, పాల్గొన్నారు.

నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా రోశయ్య



విశాలాంధ్ర-పెదకాకాని : పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి నిర్ణయించుకున్నట్లు పెదకాకాని గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వరికుంట రోశయ్య అన్నారు. శనివారం పెదకాకానిలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీల రాజ్యాధికారం కోసం పోరాడుతానని, అరాచక పాలనను తరిమికొడదామని, దోపిడీ నేతలపై తిరుగుబాటు ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును తనకు వేసి తనను ఆశీర్వదించాల కోరారు.

ఎన్నికల అక్రమాలుపై స్పందించండి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల అక్రమాలుపై వెంటనే స్పందించాలని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250264కు వాట్సాప్ నెంబర్ 8790005577కి ఫిర్యాదు చేయాలని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల కోసం ప్రచారం చేసే ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లపై కఠిన చర్యలు తీసుకునేటట్లు ఎన్నికల అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, దీనికి భిన్నంగా ఏదైనా రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే ఐపీసీ సెక్షన్ 171, 123తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 134, 134(ఎ) సెక్షన్ కింద చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ; వార్డు సచివాలయ సిబ్బందికి ఎన్నికల విధులను పరిమితంగా అప్పజెప్పాలని, వలంటీర్లను పూర్తిగా ఎన్నికలకు దూరంగా ఉంచాలన్నారు. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రభుత్వ భవనాలు, ఆస్తులపై ఉన్న కటౌట్స్, బ్యానర్స్, జెండాలను తొలగించాలని, చర్చీలు, దేవాలయాలు, మసీదులలో ఎన్నికల ప్రచారం జరపరాదని వెల్లడించారు. డబ్బులు, మద్యం లాంటి ప్రలోభాలతో ఓటర్లను ప్రభావితం చేయరాదని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 328/2023 - I.A. No. 327/2023
in O.S. No. 505/2023

వేమూరి శ్రీనివాసులు ... వాది/ పిటీషనర్
మరియు
గుర్రం పద్మావతి మరియు ఇతరులు
... ప్రతివాది/ రెస్పాండెంటు

టు: గ్రంథి సుధారాణి, భర్త జి.రాజేష్,
C/o గ్రంధి మోహన్‌రావు గుంటూరు వారి వీధి, గుంటూరు

ఈ దావాలో పరిహార నిమిత్తము మీ మీద దావా దాఖలు చేసియుండుట వలన స్వతహాగా గానీ, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరము చెప్పకూడిన ప్లీడరు ద్వారా కానీ, సదరు దావాకు ప్రత్యుత్తరములు చెప్పగలందులకు 2024 సంవత్సరం మార్చి నెల **26వ తారీఖు పగలరు 10:30** నిముషములకు పై కోర్టులో హాజరు అగుటకు నీకు/మీకు దావా సమను ద్వారా తెలియజేయుచున్నాను.

(పై కోర్టువారి ఉత్తర్వులతో

బద్దిపూడి శ్రీనివాసరావు, బి.ఏ., బి.ఎల్.
అడ్వకేట్, 35-4-69, సీతారామపురం,
ఒంగోలు, సెల్ : 9440660929

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ, యస్.వి.ఓ. కాలనీ, సంతోష్‌నగర్ 2వలైను, వేణుగోపాల స్వామీ గుడి రోడ్ ఎదురు, వినీలా టవర్స్, ఫ్లాటు నెం.201 కాపురస్తుడు కనుపర్తి వెంకట శివ రామారావు, తండ్రి.లేటు అప్పారావు గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు తండ్రి గారి పేరిటిన ఉన్న, గుంటూరు డి.& సబ్.డి, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం:16-ఇలో య.2-18సెంట్లలో య.0-28సెంట్లలో చ.గ. 600లు(చ.గ.400లు & చ.గ.200లు) కలిగిన రెండు ఒరిజినల్ దస్తావేజు నెంబర్లు 5625/1987 & 9358/1994 యస్.ఆర్.ఒ.గుంటూరులో రిజిష్టరు కాబడిన దస్తావేజులు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకొని ది:13-03-2024న ఏ.టి. అగ్రహారంలో జిరాక్సు తీసుకొనుటకు వెళ్ళు క్రమంలో పోయినవి. ఆ చుట్టుప్రక్కల ఎంత విచారించినను దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైన దొరికిన యెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు గాక సదరు దస్తావేజును దుర్వినియోగపరచిన యెడల నాక్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు భాధ్యులుకాగలరు.

కె. కృష్ణకిషోర్, అడ్వకేటు,
జిల్లా కోర్టు ఎదురు, గుంటూరు, సెల్:7799661199

వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా ఖరారు

- గుంటూరు ఎంపీగా కిలారి, నరసరావుపేట ఎంపీగా అనిల్
- గుంటూరు శాసనసభకు కొత్త ముఖాలు
- పలు స్థానాల్లో మార్పులు
- పల్నాడులో చిలకలూరిపేట మినహా పాత వారికే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు : శాసనసభ, పార్లమెంట్ అభ్యర్థుల తుది జాబితాను రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి శనివారం ప్రకటించారు. ఈ జాబితాలో గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఇద్దరు ఎంపీ అభ్యర్థులతో పాటు 14 శాసనసభ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. ఇక గుంటూరు ఏడు శాసనసభ స్థానాలలో పలువురు కొత్త వారికి అవకాశం కల్పించారు. పలు స్థానాలకు మార్పులు చేశారు. పల్నాడు జిల్లాలోని ఏడు స్థానాలకు ఒక్క చిలకలూరిపేట మినహా మిగిలిన ఆరు స్థానాలకు పాత వారికే అవకాశం కల్పించారు. గత ఎన్నికల్లో పొన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన కిలారి వెంకట రోశయ్యను ఈసారి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. అదేవిధంగా నెల్లూరు టౌన్ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌ను నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఇక శాసనసభ స్థానాలకు సంబంధించి గుంటూరు జిల్లాలో గత ఎన్నికలలో ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా గెలుపొందిన మేకతోటి సుచరితను తాడికొండ అభ్యర్థిగా ప్రకటించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన విడదల రజినిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా కుమార్తె నూరి ఫాతిమాకు ప్రస్తుతం తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. అలాగే ప్రత్తిపాడు, పొన్నూరు, మంగళగిరి స్థానాలకు కొత్త ముఖాలను అభ్యర్థులుగా నిలబెట్టారు. పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట అభ్యర్థిగా గుంటూరు నగర మేయర్‌గా ఉన్న కావటి శివ నాగ మనోహర్ నాయుడును ప్రకటించారు. మిగిలిన స్థానాలలో ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారికే అవకాశం కల్పించారు. పల్నాడులో పలు స్థానాలలో మార్పులు జరుగుతాయని ప్రచారం జరిగినప్పటికి తుది జాబితాలో పాత వారికే అవకాశం కల్పించడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్లయింది.

అభ్యర్థులు వీరే:

గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా కిలారి వెంకట రోశయ్య, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా పి.అనిల్‌కుమార్ యాదవ్‌లను ప్రకటించారు.

గుంటూరు జిల్లా నియోజకవర్గ అభ్యర్థులుగా మేకతోటి సుచరిత (తాడికొండ), బలసాని కిరణ్‌కుమార్ (ప్రత్తిపాడు), అన్నా బత్తుని శివకుమార్(తెనాలి), అంబటి మురళి (పొన్నూరు), విడదల రజిని(గుంటూరు పశ్చిమ), షేక్ నూరి ఫాతిమా(గుంటూరు తూర్పు), మురుగుడు లావణ్య(మంగళగిరి) ఉన్నారు. అదేవిధంగా పల్నాడు జిల్లాకు సంబంధించి నంబూరు శంకరరావు (పెదకూర పాడు), బొల్లా బ్రహ్మనాయుడు(వినుకొండ), అంబటి రాంబాబు (సత్తెనపల్లి), కాసు మహేష్ రెడ్డి (గురజాల), కావటి శివనాగమనోహర్ నాయుడు (చిలకలూరిపేట), డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (నరసరావుపేట), పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(మాచర్ల) ఉన్నారు.

'ప్రజా గళం' సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకటించిన మరుక్షణం నుంచి రాష్ట్రానికి పట్టిన శని వదిలి పోతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, 'అయోధ్య నిర్మితమైనంత వేగంగా అమరావతి కూడా నిర్మాణం జరగాలని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీల ఉమ్మడి సమావేశం గుంటూరులోని స్థానిక మౌర్య ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగింది. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఏపీని పునః నిర్మించుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా పొత్తులో భాగంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎలాంటి అరమరికలు లేకుండా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన సూచించారు. డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ అమరావతి వంటి ప్రతిష్టాత్మకమైన నగర నిర్మాణానికి బీజేపీ సహకారం కూడా కావాలని కోరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ ఆవిడే మాట్లాడుతూ త్వరలో ఏపీకి వైసీపీ విముక్తి కలుగుతుందని, నేడు జరగబోయే 'ప్రజాగళం' సభను విజయవంతం చేయాలని ప్రజలను ఆయన కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ కూటమి విజయానికి 'తొలి అడుగు' గా నేడు నరేంద్ర మోడీ హాజరు కాబోయే 'ప్రజాగళం' సభ నాంది పలుకుతుందన్నారు. కార్యక్రమంలో తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు తూర్పు, పశ్చిమ టీడీపీ అభ్యర్థులు పిడుగురాళ్ల మాధవి, మహమ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్ర, టీడీపీ, బీజేపీ, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మయ్య హంతకులను అరెస్ట్ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సుదీర్ఘ కాలం విప్లవం కోసం అంకితమై పని చేసిన కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్యను విప్లవం ముసుగులో హత్య చేసిన చంద్రం ముఠాను తక్షణం అరెస్టు చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో నాదెండ్ల బ్రహ్మయ్య సంస్మరణ సభ దళిత, బహుజన, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం జరిగింది. సభకు న్యాయవాది శిఖా సురేష్ అధ్యక్షత వహించారు. గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బ్రహ్మయ్యను తామే హత్య చేశామని హంతకులు ప్రకటన విడుదల చేసిన ఇంతవరకు జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. 40 సంవత్సరాలు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ప్రజా నాయకుడి హత్య జరిగినా పోలీసుల్లో చలనం లేకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేదప్రజలకోసం పోరాడిన బ్రహ్మయ్య చిరంజీవిగా ఉంటారని కొనియాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీలు పోరాడుతుంటే నాదెండ్ల బ్రహ్మయ్యను అతను పని చేస్తున్న పార్టీ చర్చల పేరుతో పిలిచి గొంతుకు తాడుబిగించి దారుణంగా హత్య చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మాజీమంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్, వీసీకే పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కైలా జయసుధ, విరసం నాయకులు సీఎస్‌ఆర్ ప్రసాద్, చిలుకా చంద్రశేఖర్, వై.వెంకటేశ్వరరావు, సాధు మాల్యాద్రి, పాల్గొన్నారు.

బాల్యాన్ని విషతుల్యం చేస్తున్న సామాజిక మాధ్యమాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నేడు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడుతున విద్యార్థుల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని, దీని వల్ల వారి జీవితం విషతుల్యమవుతున్నదని ఎమ్మెల్సీ టి.కల్పలత రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆంధ్రా లూథరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఏ.ఎల్ బిఈడి కళాశాలలో శనివారం సామాజిక మాధ్యమాల వ్యసన నియంత్రణకు ఉపాధ్యాయులు తీసుకోవలసిన దిశా నిర్దేశ మార్గదర్శకాలు అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్పలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌పై అధిక ఆసక్తి కనపరుస్తూ వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తప్పనిసరిగా సెల్ ఫోన్ పిల్లలకు దూరంగా ఉంచాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.ఎస్తేరు సునీల, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ అంజన్ కుమార్, డాక్టర్ డి శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పాల్ రత్నాకర్, స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈద శామ్యూల్ రెడ్డి, డైరెక్టర్ అంజిరెడ్డి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు మాట్లాడారు. ఏపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావు, డాక్టర్ డి.నాగచంద్రిక, మేనేజర్ ఎస్ అబ్రహం వెస్లీ, అధ్యాపకులు ఎం వినయ్, పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అధునాతన వైద్యాన్ని మన గడప ముందుకే తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని ఆయన కొనియాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను డీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుతో కలిసి అప్పిరెడ్డి లబ్ధిదారులకు శనివారం అందజేశారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా బలోపేతమై అసమానతలు తొలగి అంతరాలు లేని అందమైన సమాజం ఆవిష్కృతమవుతుందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకట కృష్ణ, షేక్ రోషన్, మోతుకూరి వెంకటరత్నం, మార్కెట్ బాబు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే మూడు పార్టీల కలయిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను అంతమొందించేందుకే టీడీపీ, జనసేన, బీజేపీలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నానీ) పేర్కొన్నారు. శనివారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యలయంలో పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం, గుంటూరు పశ్చిమ నియోజవర్గ టీడీపీ అభ్యర్థి పిడుగురాళ్ల (గల్లా) మాధవితో నియోజకర్గ టీడీపీ నేతల పరిచయ కార్యక్రమం, చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరగబోయే 'ప్రజా గళం' సభకు నియోజకవర్గం నుండి జనసమీకరణ చేసి విజయవంతం చేయుట కొరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పరంగా 20 ఏళ్ళు వెనక్కి పోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు తమ పార్టీ అటు బిజెపితోను ఇటు జనసేనతో ఎన్నికల పొత్తు పెట్టుకుందని వివరించారు.

పాఠశాల స్థాయిలోనే తెలుగు నేర్చుకోవాలి



విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అరవింద హైస్కూల్ కుంచనపల్లి లోని విద్యార్థిని విద్యార్థులతో 'వేమన' సాహిత్యం గురించి వివరించారు. ప్రముఖ విద్యావేత్త శివరాంని పరామర్శించడానికి వచ్చిన రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి పిల్లలతో తెలుగు టీచర్లతో తెలుగు భాష గొప్పదనం గురించి వేమన పద్యాల వెనుకున్న కఠిన సత్యసూత్రాల గురించి ఎంతో గొప్పగా చెప్పారు. విద్యావేత్త, సాహిత్యవేత్త శివరాం శిష్యరికంలో సాహిత్యాన్ని ఎంతో గాఢంగా తీసుకున్నట్లు, అనంతపురంలో ఓ గ్రామంలో జన్మించి, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి రచయితగా, కథకుడిగా, విమర్శకుడిగా, ఎంతో విలువలతో కూడిన సాహిత్యాన్ని తెలుగు వారికి అందించిన ఘనత రాచపాలెందని, వారు రచించిన 'పాలి' అనే వచన కవిత్వాన్ని హృత రూపకంగా అరవింద విద్యార్థులు ప్రదర్శనను గుర్తుచేసుకుని ప్రిన్సిపల్ ఇంద్రాణి రాచపాలెం దంపతులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు మొదటి ఎడిషన్

విశాలాంధ్ర-గుంటూరు: గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ తమ 'విమెన్ ఇన్ అగ్రికల్చర్' సదస్సు యొక్క మొదటి ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ రంగంలో మహిళలను వేడుక చేయడానికి ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమం, వ్యవసాయ రంగంలో విభిన్న అంశాలను ఒకచోట చేర్చడం, భారత దేశ వ్యవసాయ రంగంలో మహిళల కీలక పాత్రను గుర్తించడానికి, గుర్తించడానికి ఆలోచనాత్మక సంభాషణలలో పాల్గొనడం ఈ శిఖరాగ్ర సమావేశం లక్ష్యం. వ్యవసాయం పురుషాధిక్య రంగం అని విస్తృతంగా అపోహ ఉన్నప్పటికీ, మన దేశ డేటా భిన్నమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. భారతదేశంలో, 86.1 మిలియన్ల మంది మహిళలు, దేశంలోని మొత్తం మహిళా కార్మికులలో 60 శాతం మంది వ్యవసాయంలో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మహిళల శాతం గ్రామీణ భారతదేశంలో 84 శాతం వరకు ఉంది. మరోవైపు, అగ్రి-బిజినెస్‌లలో కూడా, పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అందువల్ల భారత వ్యవసాయంలో మహిళల కీలకమైన, ఇంకా తరచుగా విస్మరించబడుతున్న పాత్రపై వెలుగునిచ్చేందుకు ఈ శిఖరాగ్ర సమావేశం ఉద్దేశించబడింది.

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆశయ సాధనకు తన ప్రాణాన్ని తృణప్రాయంగా పెట్టిన పొట్టి శ్రీరాములు అమరజీవిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని శాంతియుతంగా నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి మూల పురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో: ఒక ధృఢ సంకల్పం కలిగిన వ్యక్తి ఎంత దూరం అయినా వెళ్లగలరు అనడానికి పొట్టిశ్రీరాములు ఒక నిదర్శనం అని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా హిందూ కళాశాల కూడలి వద్ద గల విగ్రహానికి శనివారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు వెస్ట్ టీడీపీ ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. హిందూ కళాశాల కూడలిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు లింగం శెట్టి ఈశ్వరరావు, నాయకులు బోడపాటి నాగేశ్వరరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శాంత కుమార్, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, బ్రహ్మానందం, స్వర్ణలత, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి శనివారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శమని కొనియాడారు. పొట్టి శ్రీరాములు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో: భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం నిరాహార దీక్ష చేసి అమరుడైన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజలు మరువలేనిదని వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమం పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అంబటిని శాలువాలతో సత్కరించారు.

దుగ్గిరాలలో: మండల కేంద్రమైన దుగ్గిరాల రైలుపేట వంతెన వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం, దుగ్గిరాల దోస్తు వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వంతెన వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, దోస్త్ సభ్యులు గద్దె వాసు, అన్నవరపు సత్యనారాయణ, భాస్కరుని వెంకటేశ్వరరావు, చుండూరు లక్ష్మణరావు, చేకూరి శివ, కాకా బాబు, పసుపులేటి వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో నిస్పక్షపాతంగా సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు జరిగేలా అధికారులు పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రిటర్నింగ్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు, జిల్లా, రెవెన్యూ, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాల్గవ విడతలో లోక్‌సభకు, శాసనసభకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ శనివారం షెడ్యూల్ ప్రకటించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయటం జరుగుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ల స్వీకరణకు తుదిగడువని, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణ గడువని, మే 13వ తేదిన ఎన్నికలు జరుగుతాయని, జూన్ 4వ తేది ఓట్లు లెక్కింపు జరుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఓట్లు లెక్కింపు జరిగే జూన్ 4వ తేదిన ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవళి అమలు చేసేందుకు నియమించిన బృందాలు వెంటనే ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఆదివారం జిల్లాలో జరిగే గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షలు ఏపీపీఎస్సీ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సజావుగా జరిగేలా లైజనింగ్, చీఫ్ సూపరింటెంట్ లు సంబంధిత జిల్లా అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎన్నికలు, ఎన్ఫోర్స్మెంట్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

40 పడకల ప్రసూతి విభాగం ప్రారంభం : మంత్రి విడదల రజిని



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నూతనంగా రూ.70 లక్షల వ్యయంతో ఆధునీకరించిన 40 పడకల ప్రసూతి విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని శనివారం ప్రారంభించారు. మంత్రి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులతో కలిసి ప్రసూతి విభాగాన్ని ఆమె పరిశీలించారు. కార్పొరేట్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ప్రత్యేక శ్రద్ధతో ఈ వార్డును ఆధునీకరించామని డాక్టర్ కిరణ్ కుమార్ మంత్రి రజని దృష్టికి తీసుకెళ్ళారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం మంత్రి విడదల రజని, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏంటి కృష్ణబాబు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, డిఏంఈ డాక్టర్ నరసింహం, జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ ముస్తఫా, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీఐఐ అధ్యక్షుడు లక్ష్మీ ప్రసాద్, పూర్వ అధ్యక్షుడు రామకృష్ణ, గైనికాలజి విభాగం హెచ్ఓడి డాక్టర్ అరుణ, ప్రొఫెసర్ డాక్టర్ జయంతి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

మార్పుకి వేదికగా ప్రజాగళం బహిరంగ సభ



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 17న బొప్పూడి సమీపంలో జరగనున్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ ప్రజాగళం బహిరంగ సభ ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకంగా నిలవనుందని, ప్రజలంతా ఎదురుచూస్తున్న మార్పుకి వేదిక కాబోతుందని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి దెబ్బకు వైసీపీ నాయకులు పోటీ చేయాలా? వద్దా? అనే దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆయన అభిప్రాయపడ్డారు. నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పాలన కోసం ఐదుకోట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

గొప్ప త్యాగపురుషుడు పొట్టి శ్రీరాములు



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వరాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగపురుషుడు, సత్యాన్వేషి అని ప్రముఖ విశ్లేషకులు ఆర్‌వీ సింగరయ్య అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఆ సంస్థ కార్యదర్శి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సింగరయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష సాగించి చివరకు ప్రాణ త్యాగం చేసి అమరుడయ్యారని కొనియాడారు. దీక్ష చేస్తూనే 1952, డిశంబర్ 15న 58 రోజుల తరువాత పొట్టి శ్రీరామలు అమరుడయ్యారని పేర్కొన్నారు. విశ్రాంత అధికారి సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణ కోసం పాటుపడ్డారని, అనేక సత్యాగ్రహాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సదాశివం, మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

ల్యాబ్ పరీక్షలు క్రమంగా పెంచాలి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ల్యాబ్ పరీక్షలు క్రమంగా పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డిఎంహెచ్ఓ)అధికారి కె. విజయలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్లకు ఆదేశించారు. గుంటూరులోని డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు డిఎంహెచ్ విజయలక్ష్మి అధ్యక్షతన మలేరియా అసిస్టెంట్ అధికారులు.. మలేరియా సబ్ యూనిట్ అధికారులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు నెలవారి సమావేశం శనివారం జరిగింది. డీఎంహెచ్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అవసరమైన అన్ని రకాల పరీక్షలు చేసి సకాలంలో నివేదికలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్, ప్రభాకర్‌రెడ్డి, నరేంద్ర, సబ్ యూనిట్ అధికారులు దస్తగిరి, గణేష్, ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు తక్షణం తొలగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల కోడ్ శనివారం నుండే అమలులో ఉంటుందని, నగరంలో రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తక్షణం తొలగించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, ఎంసీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ 24 గంటల్లో నగరంలోని ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు తొలగించాలన్నారు.

CHANGE OF NAME

I, ACHUTHA VENKATA SUNIL KUMAR (Old Name), S/o. VENKATESWARA RAO, Resident of Door No.21-7-8, Vanga Vari Street, Chowthra Center, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as ATCHUTA VENKATA SUNIL KUMAR (New Name) S/o. VENKATESWARA RAO, Hereafter my name is known as ATCHUTA VENKATA SUNIL KUMAR (New Name) S/o. VENKATESWARA RAO.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, గోరంట్ల, మునుస్వామి నగర్ 2వ లైను, డోరు నెం.11-846రు కాపురస్తులు **బండ్లమూడి సాంబశివరావు** గారి కుమార్తె **బండ్లమూడి రేవతి (సెల్: 9490006525)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం.J7847341** ఒరిజినల్‌ను **ది.07-03-2024**న పెదకాకానిలో పోగొట్టుకున్నాను. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.